

# జగనాసుర వధ

## ఎందుకు?

రాష్ట్రంలో ఎన్నికలు వేగంగా తరుముకొస్తున్నాయి. విపక్ష కూటమి తమ ఎన్నికల మేనిఫెస్టోను సోమవారం ప్రకటించింది. అధికార వైసీపీ తమ ప్రణాళికను ఏప్రిల్ 27న వెల్లడించింది. వీటితో ఎవరేమిటో రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. గత ఐదేళ్లుగా అధికారంలో ఉండి తన వైఫల్యాలకు అద్దం పడుతూ.. పేదల సంక్షేమ భారాన్ని ఇక తాను ఏమాత్రం మోయలేనని, అభివృద్ధి తనకు చేతనైన పని కాదని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వెల్లడించుకున్నారు. దీనికి భిన్నంగా కూటమి మేనిఫెస్టో సంక్షేమ పథకాల రాశిని, వాసిని విస్తృతం చేస్తానని ప్రజలకు హామీ ఇస్తూ, అభివృద్ధిని వేగిరం చేస్తామని స్పష్టం చేసింది. ఈ రెండు పక్షాల్లో ప్రజలు తమకు ఎవరు కావాలో తేల్చుకునే సమయం ఆసన్నమవుతోంది. అసమర్థత, వైఫల్యాలతో కూడిన నిస్సహాయత జగన్‌ది.. ప్రజల నేటి అవసరాలు, రేపటి ఆశలను సాకారం చేయాలన్న ఉత్సాహం, శక్తి కూటమిది.

ప్రజలు గెలవాలంటే జగనాసుర వధ జరగాలి. దీనికి ముహూర్తం మే 13. ప్రజలు ఆలోచించాలి. చేయి చేయి కలిపి కదంతొక్కాలి. గుర్తుంచుకోండి.

*ఇక మిగిలింది 13 రోజులే!*





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## నేడు చీరాల, గుంటూరులో చంద్రబాబు ప్రజాగళం సభలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు బుధవారం బాపట్ల జిల్లా చీరాల, గుంటూరు సిటీలోని పట్నాల్లో జరిగే ప్రజాగళం సభలు, రోడ్‌షోల్లో పాల్గొంటారు. చంద్రబాబు మధ్యాహ్నం 1.55కి హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుండి హెలికాఫ్టర్‌లో బయలు దేరి చీరాల చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు చీరాలలోని టీడీపీ ఆఫీసు పక్కన జరిగే బహిరంగ సభలో పాల్గొని హెలికాఫ్టర్ లో గుంటూరు చేరుకుంటారు. సాయంత్రం 5.50 నుండి రాత్రి 7 గంటల వరకు గుంటూరు నగరంలోని కొరిటెపాడు టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ దగ్గర నుండి లాడ్జిసెంటర్, శంకర్‌విలాస్, హిందూ కాలేజీ మీదుగా జిన్నా టవర్ సెంటర్ వరకు రోడ్‌షో నిర్వహిస్తారు. 7.15 నుండి 8.15 వరకు జిన్నా టవర్ సెంటర్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని గన్నవరం విమానాశ్రయం చేరుకుని, విమానంలో హైదరాబాద్ వెళతారు.

సంపద సృష్టి ద్వారా

## సిసలైన సంక్షేమం

- ఆదాయాలు పెంచడమెలాగో మాకు తెలుసు
- అమరావతి ద్వారా వచ్చే రూ. 3 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆవిరి చేసిన జగన్‌రెడ్డి
- ప్రజల ఆస్తులను కబళిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం
- మా లక్ష్యం వికసిత ఆంధ్ర- జగన్ లక్ష్యం ఉత్తర కొరియా
- మేనిఫెస్టో విడుదల సందర్భంగా చంద్రబాబు



2

కూటమి మేనిఫెస్టోతో

## రాష్ట్ర పునర్నిర్మాణం

- బీజేపీ సహకారంతో పంద ఆతం మేనిఫెస్టో అమలు
- విధ్వంసంగా అన్ని రంగాల్లో తిరోగమనం
- జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- ఉమ్మడి మేనిఫెస్టో విడుదల సందర్భంగా పవన్ కళ్యాణ్





4

ఆపన్నులకు దండిగా..
అభివృద్ధికి అండగా
కూటమి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

మేనిఫెస్టో యథాతథంగా...
1 నుంచి VI వరకు



కౌంట్‌డౌన్
కామెంట్రీ

[illegible]





3

## అహంభావి.. అనర్హుడు!

- జగన్ రాజకీయాలకు పనికిరాడన్న చంద్రబాబు
- రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలుండవని హితవు
- కూటమి మేనిఫెస్టో ముందు జగన్ దిగదుడుపు
- సర్వజన సంక్షేమమే మేనిఫెస్టో ధ్యేయం
- పులివెందుల నుంచే జగన్‌పై తిరుగుబాటు
- ముస్లింలకు న్యాయం చేసే పార్టీ తెదేపా
- మనోహర్ వెళ్లినేదే త్యాగాలకు ఫలితం
- వైసీపీ దొంగలనుంచి రాష్ట్రాన్ని కాపాడాలి

తెనాలి ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన

అబద్ధాల విస్తరాకు
వడ్డించునది పాలకుడు!
విధ్వంసాల పాలనైన
విషం చిమ్మే రాక్షసుడు!

గెలుపుతోటి జగనన్న
ఎంచుకుంటు అధ్వరా!
గెలుపుకోసే మాటుచితో
తొక్కుతుంటు పుంతదారి!!

అధికారం అప్పచెప్పి
మాటమీరి బానిసేదే!
రాష్ట్ర ప్రజను భయపెట్టి
ఓటు గెలుపు కొల్లకేస్తే!!

పథకాలను వల్లెవేస్తే
ఫలితాలే అందవులే..
విధ్వంసపు పాలనాలు
పరివక్కే వెంగఫలే!

-[illegible]

చంద్రబాబు సీఎం అయితే
## ఏపీకి రావడానికి క్యూలో పరిశ్రమలు!



- దేశంలో ఏ రాష్ట్రానికి లేని చంద్రబాబు బ్రాండ్ ఏపీకి మాత్రమే సొంతం
- సింగిల్ నోటిఫికేషన్‌తో ఉద్యోగాలన్నీ భర్తీ
- కక్షసాధింపులు ఉండవు... చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను
- ప్రజావంచకులకు పూర్వాపాలనా చేస్తాం... ఏదాదిలో పెంగాంద పూర్తిచేస్తాం
- ఒంగోలు యువగళం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

6

స్వతంత్రులకు 'గాజుగ్లాసు'పై
## హైకోర్టుకు జనసేన

- 24 గంటల్లో నిర్ణయం తీసుకుంటామన్న ఈసీ తరపు న్యాయవాది
- టీడీపీ అనుబంధ పిటిషన్, విచారణ నేటికి వాయిదా

11

## స్వతంత్రులకు 'గాజుగ్లాసు' వద్దు

- సీఈఓకి జనసేన లేఖ

11

## వైసీపీ తొత్తులుగా మారిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సీఈవోకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు

10

డ్వాక్రా పేరు చెబితే చంద్రబాబులా...
## స్త్రీ శక్తి పేరు చెబితే లోకేష్ గుర్తొస్తున్నారు

- తెలుగుదేశం కుటుంబంలో ఎప్పటికీ మహిళా కార్యకర్తలు మహారాణులే
- మంగళగిరి స్త్రీశక్తి మహిళా మిత్ర, డ్వాక్రా మహిళల సమావేశంలో బ్రాహ్మణి
- బ్రాహ్మణి రాకతో పసుపుమయమైన మంగళగిరి
- దారిపొడవునా పూలవర్షంతో అపూర్వ స్వాగతం



9

# సంపద సృష్టి ద్వారా సిసలైన సంక్షేమం

- ఆదాయాలు పెంచడమెలాగో మాకు తెలుసు
- అమరావతి ద్వారా వచ్చే రూ. 3 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆవిరి చేసిన జగన్‌రెడ్డి
- ప్రజల ఆస్తులను కలకిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం
- మా లక్ష్యం వికసిత ఆంధ్ర- జగన్ లక్ష్యం ఉత్తర కొరియా
- మేనిఫెస్టో విడుదల సందర్భంగా చంద్రబాబు



అమరావతి, చైతన్యరథం: "2019 నాటికి [illegible]

[illegible]

## కూటమి మేనిఫెస్టోతో
# రాష్ట్ర పునర్నిర్మాణం

- బీజేపీ సహకారంతో వంద శాతం మేనిఫెస్టో అమలు
- ఐదేళ్లుగా అన్ని రంగాల్లో తిరోగమనం
- జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- ఉమ్మడి మేనిఫెస్టో విడుదల సందర్భంగా పవన్ కళ్యాణ్



అమరావతి,చైతన్యరథం: జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో [illegible]



[illegible]

## చంద్రబాబు సీఎం అయితే

# ఏపీకి రావడానికి క్యూలో పరిశ్రమలు!

- దేశంలో ఏ రాష్ట్రానికి లేని చంద్రబాబు బ్రాండ్ ఏపీకి మాత్రమే సొంతం
- సింగిల్ నోటిఫికేషన్‌తో ఉద్యోగాలన్నీ భర్తీ
- కక్షసాధింపులు ఉండవు... చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను
- ప్రకాశంజిల్లాను ఫార్మాహబ్‌గా చేస్తాం... ఏడాదిలో వెలిగొండ పూర్తిచేస్తాం
- ఒంగోలు యువగళం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



[illegible]



[illegible]

### ఒక్క అవకాశం మాయలో కోలుకోలేని నష్టం

[illegible]

### చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను

[illegible]

### ప్రకాశం జిల్లాను ఫార్మాహబ్‌గా మారుస్తాం!

[illegible]

### ఒంగోలును దత్తత తీసుకొని అభివృద్ధి చేయండి

[illegible]





# ఏపీకున్న బ్రాండ్ వాల్యూ.. బాబు











# మంగళగిరిని గోల్డ్ హబ్‌గా తయారుచేస్తాం

**చేనేత, స్వర్ణకారులను ఆదుకుంటాం | ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రోత్సాహకాలు అందిస్తామని నారా బ్రాహ్మణి భరోసా**





### చేనేత కేరాఫ్ మంగళగిరి

మంగళగిరిలో చేనేతకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని బ్రాహ్మణి అన్నారు. పలు షాపుల్లో చేనేత వస్త్రాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం మంగళగిరి పట్టు చీరలను కొనుగోలు చేశారు. ఎన్నికల తర్వాత లోకేష్‌తో కలిసి మంగళగిరిలో పర్యటిస్తానని చెప్పారు.





మంగళగిరి(చైతన్యరథం): స్వర్ణాభరణాల తయారీ కేంద్రంగా మంగళగిరిని అభివృద్ధి చేస్తామని టీడీపీ యువనేత నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణి మంగళగిరి లోని పలు కాలనీల్లో మంగళవారం పర్యటించారు. బజార్లలో బంగారు షాపులు, ఆభరణాల తయారీ యూనిట్లను పరిశీలించారు. వ్యాపారాలు సాగుతున్న తీరు, బంగారం తయారీ విధానం గురించి షాపుల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఓ జ్యువెలరీ షాపులో స్వయంగా ఆభరణాలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా పలువురు చేనేత వ్యాపారులు, స్వర్ణకారులు మాట్లాడుతూ 2014-2019 మధ్య చంద్రబాబు పాలనలో అమరావతికి వచ్చి వెళ్లే వారితో మంగళగిరి లో వ్యాపారాలు బాగా సాగాయని, గడిచిన ఐదేళ్లుగా వ్యాపారాలు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బ్రాహ్మణి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బ్రాహ్మణి స్పందిస్తూ లోకేష్‌ను గెలిపించడం ద్వారా మంగళగిరిని గోల్డ్ హబ్‌గా తయారు చేసుకుందామని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు.







## పచ్చళ్ల తయారీ కేంద్రం పరిశీలన

మంగళగిరి పట్టణంలో విజయ పచ్చళ్ల తయారీ కేంద్రాన్ని నారా బ్రాహ్మణి పరిశీలించారు. మహిళలతో కలిసి ఆవకాయ పచ్చడి కలిపారు.నిర్వాహకులు తయారు చేసిన కొత్త ఆవకాయ పచ్చడిని రుచి చూశారు. పచ్చడి తింటుంటే చిన్నప్పుడు అమ్మ పెట్టిన ఆవకాయ గుర్తొస్తోందన్నారు. చిరు వ్యాపారులు తమ కాళ్లపై తాము నిలబడి ఉపాధి పొందేలా అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. అనంతరం చెరకు రసం అమ్మే మహిళతో మాట్లాడారు. చెరకు రసం తాగారు. తనకు సొంతిల్లు లేదని, లోకేష్‌కి చెప్పి ఇప్పించాలని ఆ మహిళ కోరగా,తప్పకుండా సొంతింటి కల నెరవేరుస్తామని బ్రాహ్మణి భరోసా ఇచ్చారు.









## డ్వాక్రా పేరు చెబితే చంద్రబాబులా...

# స్త్రీ శక్తి పేరు చెబితే లోకేష్ గుర్తొస్తున్నారు

దుగ్గిరాల(చైతన్యరథం): డ్వాక్రా పేరు చెబితే చంద్రబాబు ఎలా గుర్తుకు వస్తారో స్త్రీ శక్తి పేరు చెబితే నారా లోకేష్ అలా గుర్తుకువస్తున్నారని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలలోని జంపాల కళ్యాణ మండపంలో స్త్రీశక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. బ్రాహ్మణి రాకతో దుగ్గిరాల మొత్తం పసుపుమయం అయింది. బ్రాహ్మణికి డ్వాక్రా మహిళలు ఘనస్వాగతం పలికారు. ఆమెపై దారి పొడవునా పూల వర్షం కురిపించారు. మిమ్మల్ని చూస్తుంటే అన్న ఎన్టీఆర్ పక్కే వచ్చినా అన్నట్లు ఉందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ... ఇంటిని సమర్థవంతంగా నడిపే మహిళ రాజకీయాల్లోనూ మరి ఎంత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీ ఆర్ మగవారితో సమానంగా మహిళలకూ అవకాశాలి ల్పారు. ఆస్తిలో సమానహక్కు ఇచ్చారు. మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ సంక్షేమానికి కొనసాగింపుగా మహిళల ఆర్థిక స్వావలం బనకు చంద్రబాబు డ్వాక్రాకు శ్రీకారం చుట్టి వారి స్థితి గతులను మార్చేశారు. పండా, రెండు పందల కోసం భర్త వైపు చూసే స్థాయి నుండి అంతర్జాతీయ వేదికల పై ప్రసంగాలు ఇచ్చే స్థాయిలో మహిళలను దిగర్వంగా నిలబెట్టారు. కానీ దురదృష్టవశాత్తు గత ఐదే_ళ్లు మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

- తెలుగుదేశం కుటుంబంలో ఎప్పటికీ మహిళా కార్యకర్తలు మహారాణులే
- దుగ్గిరాల స్త్రీశక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళల సమావేశంలో బ్రాహ్మణి
- బ్రాహ్మణి రాకతో పసుపుమయమైన దుగ్గిరాల
- దారిపొడవునా పూలవర్షంతో అపూర్వ స్వాగతం



అధిక ధరలు, నాసిరకం మద్యం(బ్రాండ్స్) వంటి వాటితో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని బ్రాహ్మణి అన్నారు.

### ఇతర నియోజకవర్గాల్లోనూ స్త్రీ శక్తి పథకం

19 ఏళ్ల వయసులో వివాహమైన నేను ఉన్నత చదువులు చదువుకునేందుకు నారా లోకేష్ ఇచ్చిన ప్రోత్సాహం మరువలేను. అదే ప్రోత్సాహాన్ని స్త్రీ శక్తి సహా 29 పథకాల ద్వారా మంగళగిరి ఆడబిడ్డలకు లోకేష్ అందిస్తున్నారు. స్త్రీ శక్తి ద్వారా టైలరింగ్ నేర్చుకుని ఆర్థిక ఉపాధి పొందుతున్న మహిళలను చూస్తుంటే తనకు సంతోషంగా ఉందని బ్రాహ్మణి అన్నారు.

ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ... స్త్రీ శక్తి పథకం ద్వారా ఉపాధి పొందామని, తద్వారా కుటుంబానికి ఆర్థికంగా తమవంతు సాయం అందిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ విజయానికి తమ వంతు ప్రచారం చేయాలని విదేశాల నుండి సొంత ఊరికి వచ్చామని పలువురు ఎన్ఆర్ఐలు చెప్పారు.











### పసుపు రైతులతో ముఖాముఖి

దుగ్గిరాలలో పసుపు మిల్లును బ్రాహ్మణి పరిశీలించారు. పసుపు కొమ్ముల నుంచి పసుపును ఎలా తయారు చేస్తారో అక్కడి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. లోకేష్ ఒకేసారి గెలిపిస్తే నియోజకవర్గంలో మరిన్ని పరిశ్రమలు తీసుకొస్తారని హామీ ఇచ్చారు. అనంతరం దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడులో దశాబ్దాల చరిత్ర కలిగిన చరిలాల అన్నపూర్ణమ్మ జిలేబీ షాపును బ్రాహ్మణి సందర్శించారు. వారు తయారుచేసిన జిలేబీ, ఇడ్లీ రుచి చూశారు.













## టూకీగా..

### చంద్రబాబుపై ఓవైసీ వ్యాఖ్యలు సరికాదు

- తీవ్రంగా ఖండించిన ఫారూక్ షిబ్లీ

### వైసీపీకి గుంటూరు డిప్యూటీ మేయర్ గుడ్‌బై

- నేడు టీడీపీలో చేరిక

### జగన్ రిమోట్ భారతి చేతుల్లో

- వైఎస్ షర్మిల ఎద్దేవా

# వైసీపీ తొత్తులుగా మారిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- పెద్దిరెడ్డి అరాచక సామ్రాజ్యంగా పుంగనూరు
- ప్రతిపక్ష ప్రచార వాహనాల ధ్వంసం, కార్యకర్తలపై దాడులు నిత్యకృత్యం
- అక్కడి డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి పోలీసు అధికారిగా అనర్హుడు
- టీడీపీ ఓటర్లను బెదిరిస్తున్న ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ సుధాకర్
- టీడీపీపై కక్ష కట్టినట్లుగా వ్యవహరిస్తున్న చిత్తూరు ఆర్వో అరుణ
- ఇండిపెండెంట్లకు గాజుగ్లాసు గుర్తు కేటాయించకుండా రిజర్వ్ చేయాలి
- సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు



### పుంగనూరు డీఎస్పీని తొలగించాలి

### బెదిరిస్తున్న డీఎస్పీ

### గాజుగ్లాసు గుర్తును రిజర్వ్ చేయాలి




### నేటి నుంచి నందమూరి రామకృష్ణ ఎన్నికల ప్రచారం

### మహాకవి శ్రీశ్రీకి చంద్రబాబు నివాళులు

# స్వతంత్రులకు 'గాజు గ్లాసు' వద్దు

- సీఈవోకి కనకమేడల లేఖ
- కూటమి అభ్యర్థులకు నష్టమని వివరణ
- ఇంటివద్దనే పింఛన్లు ఇవ్వాలని వినతి

న్యూఢిల్లీ: గాజుగ్లాసు గుర్తును ఇండిపెండెంట్లకు కేటాయించడంపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు. అలాగే మే నెలలో పింఛన్ల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయకపోవడంపైనా సీఈవోకి మాజీ ఎంపీ ఫిర్యాదు చేశారు. అనంతరం కనకమేడల మీడియాతో మాట్లాడుతూ... ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేస్తున్నాయని తెలిపారు.



### పింఛన్లపై కుట్రలు

## వివేకా హత్య తరువాత జగన్‌తో అవినాష్ ఫోన్లో ఏం మాట్లాడాడు: సునీత



## బీసీ, ఎస్సీ, ఎస్టీల హంతకులకు కఠిన శిక్షలు

**ఉమ్మడి మేనిఫెస్టోలో హామీనిచ్చిన టీడీపీ, జనసేన**

## స్వతంత్రులకు 'గాజుగ్లాసు'పై హైకోర్టుకు జనసేన

- 24 గంటల్లో నిర్ణయం తీసుకుంటామన్న ఈసీ తరపు న్యాయవాది
- టీడీపీ అనుబంధ పిటిషన్, విచారణ నేటికి వాయిదా




## ప్రజల్లోకి దూసుకెళ్లిన కూటమి మేనిఫెస్టో

- ఎన్డీఏని గెలిపిస్తేనే సంక్షేమం, అభివృద్ధి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ స్పష్టీకరణ



# ప్రజాగళం

## ఉమ్మడి మేనిఫెస్టో - 2024



# ముందుమాట

ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ కత్తి మొనపై వేలాడుతోంది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన తెలుగుజాతి నేడు ఆంధ్రప్రదేశ్ పరిస్థితిని చూసి తలదించుకుంటోంది. లూటీ కోసమే రూ.13 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారు. గత అయిదేళ్ళుగా అన్ని రంగాల్లో రాష్ట్రం తిరోగామి దిశలో పయనిస్తున్నది. సమాజంలో ఎటుచూసినా అభద్రత, అశాంతి, హత్యలు, ఆత్మహత్యలు కానవస్తున్నాయి. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారు. రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేస్తూ నవమోసాలు చేస్తున్నారు. పట్టభద్రుల నిరుద్యోగంలో 24 శాతంతో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో, రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానంలో, 18 ఏళ్లలోపు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలలో 2వ స్థానంలో ఉంది. పోలవరం, నదుల అనుసంధానాన్ని గోదాట్లో ముంచేశారు. సంపద సృష్టి, ఉపాధికల్పనా కేంద్రమైన ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారి మళ్లించాడు.

అన్న క్యాంటీన్లు, నిరుద్యోగభృతి, పండుగ కానుకలు లాంటి వందకు పైగా తెలుగుదేశం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశాడు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేస్తున్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్ర చందనం, రేషన్ బియ్యం మాఫియాలతో రూ.8 లక్షల కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 10% కోతకోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవులకు దూరం చేశారు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశారు. 30 వేల మంది ప్రాణాలు తీసి వారి భార్యల మాంగల్యాలు మంటగలిపారు. గృహనిర్మాణం పేరుతో పేదలను అప్పులపాలు చేశారు. ప్రశ్నించిన ప్రతిపక్షాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను 600 మందిని హత్య చేశారు. బాబాయి వివేకానందరెడ్డి హంతకులను కాపాడుతున్నారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు దారిమళ్ళించి గ్రామ, పట్టణాభివృద్ధిని దెబ్బతీశారు. ఈ విధ్వంస పరిస్థితులను చక్కదిద్ది రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ఈ ఎన్నికలు రూపంలో ఒక్క అవకాశం మన ముందుకు వచ్చింది. సైకో పాలనను సాగనంపి స్వర్ణాంధ్రను నిర్మించుకోవడానికి ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఘన విజయం చేకూర్చాల్సిన అవసరం ప్రతి ఓటరుపై ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాము.

అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం 'సూపర్ సిక్స్' పేరుతో ఆరు హామీలను మీముందు వుంచటం జరిగింది. జనసేన పార్టీ వారు ప్రతిపాదించిన 'షణ్ముఖ వ్యూహం' అంశాలను పొందుపరిచాం. వాటిని మీరందరూ ఆమోదించడం మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది. ఈ మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలన్నింటినీ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుంది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి అవసరమైన నిధులను సాధించి రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చేస్తాం.

## సూపర్ సిక్స్

- యువతకు 20 లక్షల ఉద్యోగాలు / నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000
- ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు రూ.1500 (19 సం॥ నుంచి 59 సం॥ వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### సూపర్ సిక్స్ 2.0 / షణ్ముఖ వ్యూహం

- ఇంటింటికీ రక్షిత తాగునీరు : ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్
- పూర్ టు రిచ్ : పేదలను సంపన్నులను చేసే దిశగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్ (పి4) పథకాలు
- రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టి తద్వారా ప్రజల నైపుణ్యత స్థాయిని పెంచుతాం
- సౌభాగ్యపథం : చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, అంకుర సంస్థలకు ప్రాజెక్టు వ్యయంలో గరిష్టంగా రూ.10 లక్షల వరకు సబ్సిడీ
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిని త్వరితగతిన పెంచడానికి పటిష్టమైన చర్యలు
- ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధి

## యువత సంక్షేమం

- మెగా డీయస్సీ, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్
- ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్ల ఏర్పాటు
- అత్యధిక ఉద్యోగ కల్పన చేసే ఎంఎస్ఎంఈ సెక్టార్‌కు ప్రోత్సాహకాలు
- మూతపడిన ప్రతి నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని పునఃప్రారంభం-విస్తరణ
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పిస్తాం
- క్రీడలు : ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధిపరిచి రాష్ట్ర యువతను అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాం. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు రాష్ట్రాన్ని వేదికగా మారుస్తాం
- డిజిటల్ లైబ్రరీలు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలకు ప్రిపేర్ కావడం కోసం డిజిటల్ లైబ్రరీల స్థాపన
- NDA ప్రభుత్వం తెచ్చిన 10 శాతం EWS రిజర్వేషన్లను అమలు చేస్తాం. ప్రతి 5 ఏళ్లకు ఒక సారి ఆర్థిక సర్వే చేసి రిజర్వేషన్లు అమలు చేస్తాం.

## బీసీ డిక్లరేషన్

- బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తాం.
- బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం
- బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తాం.

## బీసీలకు రాజకీయ ప్రాధాన్యత

- స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34% రిజర్వేషన్
- చట్ట సభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం.
- తక్కువ జనాభాతో, ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేషన్ల ద్వారా రాజకీయ భాగస్వామ్యం

## బీసీల ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తాం

- దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు
- స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు వ్యయం చేస్తాం.
- రూ.5000 కోట్లతో 'ఆదరణ' పథకం పునరుద్ధరిస్తాం.

## శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాం

## యాదవ/కురుబ

అత్యాధునిక ప్రమాణాలతో గొర్రెల పెంపకం యూనిట్ల స్థాపనకు రాయితీలు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లకు బీమా సౌకర్యం

## చేనేత ఉత్పత్తులపై జీయస్‌టీ రీయంబర్స్ చేస్తాం

పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్లూమ్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్

## నాయీ బ్రాహ్మణులు

దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25 వేలు గౌరవ వేతనం. షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్

## గీత కార్మికులు : మద్యం షాపుల్లో 10% కేటాయింపు

## వడ్డెర

క్వారీల్లో 15% రిజర్వేషన్... రాయల్టీ, సీనరీ ఛార్జీల్లో మినహాయింపు

## రజక : దోబీఘాట్ల నిర్మాణాలకు ప్రోత్సాహం, విద్యుత్ ఛార్జీల రాయితీ

## మత్స్యకారులు

సముద్రంలో వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20,000 ఆర్థిక సాయం, జీవో 217 రద్దు చేస్తాం. బోట్ల మరమ్మత్తులు, ఆధునిక కమ్యూనికేషన్‌కు ఆర్థిక సాయం

## స్వర్ణకారుల అభివృద్ధికి కొత్తగా కార్పొరేషన్ ఏర్పాటు

## తోట చంద్రయ్య, అమర్నాథ్‌గౌడ్, జల్లయ్య యాదవ్, పాల సుబ్బారావు లాంటి బీసీలను హత్య చేసిన వైకాపా గూండాలకు శిక్ష పడే విధంగా చర్యలు

## మహిళా సంక్షేమం

- స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.3 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంపు
- ప్రత్యేక పథకం ద్వారా పి4 మోడల్‌లో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి చర్యలు
- అంగన్‌వాడీ కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ చెల్లిస్తాం. ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపు దిశగా చర్యలు
- ఉద్యోగాలు చేసే మహిళలకు హాస్టల్ వసతి కల్పన
- విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకం ద్వారా రుణాలు
- పండుగ కానుకలు, పెళ్లి కానుకలు పునరుద్ధరిస్తాం

## ఉద్యోగస్తులు, పెన్షనర్స్

- గత వైయస్సార్ పాలనలో ప్రధాన వ్యవస్థలన్నీ విధ్వంసమయ్యాయి. ముఖ్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు, అవమానాలకు గురయ్యారు. వారి గౌరవాన్ని పునఃప్రతిష్ఠించి చేసి పూర్తి అనుకూల వాతావరణంలో వారు పనిచేసేలా తగు చర్యలు చేపడతాం.
- సీపీయస్/జీపీయస్ విధానాన్ని పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తాం
- ఉద్యోగులకు మెరుగైన పీఆర్‌సీ అమలు చేస్తాం. అలవెన్స్ పేమెంట్స్ పైన కూడా పునఃపరిశీలన చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ప్రకటిస్తాం
- రాష్ట్రంలోని ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు ప్రతి నెలా 1వ తారీఖున జీతాలు, పెన్షన్‌లు చెల్లిస్తాం. వీరికి రావాల్సిన బకాయిలు కూడా చెల్లించే ఏర్పాటు చేయబడుతుంది. పెన్షనర్స్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు.
- తక్కువ జీతాలు పొందే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్, కన్సాలిడేటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపు
- వాలంటీర్ల గౌరవ వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు

## పాడి రైతులు

- పశువుల కొనుగోళ్లు, దాణా, మందుల కొనుగోళ్లపై సబ్సిడీలు - ఇన్సూరెన్స్ సౌకర్యం - గోకులాల ఏర్పాటు - మేత కోసం బంజరు భూముల కేటాయింపు
- గోపాలమిత్రల పునర్నియామకం దిశగా చర్యలు

## కాపు సంక్షేమం

- ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు అదనంగా కాపుల సంక్షేమం కోసం కనీసంగా రానున్న ఐదేళ్లలో రూ.15 వేల కోట్లు నిధులు కేటాయించి కాపుల సాధికారిత, అభివృద్ధి కోసం చర్యలు చేపడతాం.
- కాపు యువత, మహిళల నైపుణ్యాభివృద్ధికి, స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇస్తాం.
- కాపు భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తాం.

## ఆర్యవైశ్య సంక్షేమం

- ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు తగు మేరకు నిధులు కేటాయింపు
- చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాల సౌలభ్యం
- స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపార నిర్వహణకు పటిష్ట చర్యలు
- కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారిక కార్యక్రమంగా చేపడతాం

## క్షత్రియ సంక్షేమం

- భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టుగా నామకరణం
- ప్రజా రాజధాని అమరావతిలో అల్లూరి సీతారామరాజు స్మృతివనం నిర్మాణానికి 5 ఎకరాల స్థలం కేటాయింపు

## అగ్రవర్ణ పేదల సంక్షేమం

కమ్మ, రెడ్డి, వెలమ మరియు ఇతర అగ్రకుల కార్పొరేషన్‌లకు తగు విధంగా నిధులు కేటాయించి వారి సాధికారిత, అభివృద్ధికి చర్యలు చేపడతాం.

## ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి ప్రత్యేక చొరవ

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎక్స్‌సర్వీస్‌మెన్ సంక్షేమానికి కృషిచేస్తాం. వారి సమస్యలను పరిష్కరిస్తాం.

## సామాజిక భద్రత పింఛన్లు పెంపు

- రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంపు - ఏప్రిల్ 2024 నుంచి అమలు
- దివ్యాంగుల పింఛన్ రూ.6,000 పెంచుతాం.
- పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు పింఛన్
- కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు పింఛన్

## పేదలందరికీ నాణ్యమైన ఇళ్ళు

- గృహ నిర్మాణానికి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం మంజూరు చేస్తాం
- ఇప్పటివరకు మంజూరై పట్టాలు పొందిన వారికి ప్రభుత్వం నుంచి
- పక్కా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం

## ఎస్సీ, ఎస్టీ సంక్షేమం

- జిల్లావారీగా వర్గీకరణ అమలుచేస్తాం
- ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పెంఛన్ మంజూరు
- సబ్‌ప్లాన్ నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేస్తాం.
- ఏజెన్సీలో ఆదివాసీ ఉపాధ్యాయుల నియామకం. జీవో 3 పునరుద్ధరణ
- ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల పునరుద్ధరణ
- డా॥ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, మంత్రసానియాదవ్, డా॥ అచ్చెన్న తదితరుల హత్యలకు కారకులను కోర్టుల్లో శిక్షపడే విధంగా చర్యలు
- ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తాం

## ముస్లిం మైనారిటీల సంక్షేమం

- ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్ళకే పెన్షన్
- మైనారిటీలకు ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు, ఖబరిస్థాన్‌లకు స్థలాలు కేటాయింపు; విజయవాడ సమీపంలో హజ్‌హౌస్ నిర్మాణం
- నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా రూ.100 కోట్లు కేటాయింపు - మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు
- ఇమామ్, మౌజన్‌లకు ప్రతినెలా రూ.10 వేలు మరియు రూ.5 వేలు గౌరవ వేతనం;
- అర్హత ఉన్న ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమించుట
- మసీదుల నిర్వహణకు ప్రతి నెలా రూ.5 వేలు ఆర్థిక సాయం - హజ్ యాత్రకు వెళ్లే ఒక్కో ముస్లింకు రూ.1 లక్ష సాయం.

## క్రిస్టియన్‌ల సంక్షేమం

- క్రిస్టియన్ మిషనరీస్ ప్రాపర్టీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు
- చర్చిల నిర్మాణం, పునరుద్ధరణకు ఆర్థిక సాయం
- శ్మశాన వాటికలకు స్థల కేటాయింపు
- జెరూసలెం యాత్రికులకు సాయం

## వ్యవసాయం

- 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా
- రాయితీతో సోలార్ పంప్‌సెట్లు - మిగిలిన విద్యుత్ ప్రభుత్వం కొనుగోలు
- సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు
- ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు
- కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసి అన్ని సంక్షేమ పథకాలు అందించుట - పంటల బీమా వర్తింపు
- రైతు కూలీలకు కార్పొరేషన్ స్థాపించి రాయితీలు / సంక్షేమ పథకాల అమలు
- ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో 1000 ఎకరాలలో సేంద్రీయ వ్యవసాయం (ZBNF) చేపట్టి వారికి ఆర్థిక, సాగు, మార్కెటింగ్ అంశాల్లో తోడ్పాటు
- ప్రభుత్వ రంగంలో గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్ల ఆధునీకరణ, నూతన యూనిట్ల ఏర్పాటు
- దళారుల దోపిడీని అరికట్టడానికి ఏపీఎంసీ యాక్ట్ పటిష్టంగా అమలు
- డ్రిప్ ఇరిగేషన్‌కు 90% సబ్సిడీ
- రాష్ట్రంలో సెరికల్చర్‌ను ప్రోత్సహించి రైతులను ఆదుకుంటాం. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

## సాగునీటి రంగం

- పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి
- గాలేరు-నగరి, హంద్రీ-నీవా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, తోటపల్లి రిజర్వాయర్, వంశధార-నాగావళి నదుల అనుసంధానం వంటి ప్రాజెక్టుల శీఘ్రతర నిర్మాణానికి చర్యలు
- రాష్ట్రంలోని నదుల అనుసంధానం-ప్రతి ఎకరాకు నీరు
- రాయలసీమ, ఉత్తరాంధ్ర పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి

## కార్మికులు

- రవాణా రంగం : డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాల అమలు - డ్రైవర్లను ఓనర్లు చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు రూ.4 లక్షల వరకు పొందే రుణాలపై 5% సబ్సిడీ వడ్డీ సబ్సిడీ
- బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు, ట్యాక్సీ డ్రైవర్లకు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం
- జీవో 21 రద్దు చేసి ఫైన్‌ల భారం తగ్గింపు
- వాహనాలపై పెంచిన గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు
- అసంఘటిత రంగ కార్మికులు: చంద్రన్న బీమా పునరుద్ధరణ అసంఘటిత కార్మికులందరికీ వర్తింపు
- భవన నిర్మాణ బోర్డు పునరుద్ధరణ
- ముఠా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు

## చంద్రన్న బీమా పథకం

- సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు బీమా సౌకర్యం

## వైద్యం, ఆరోగ్యం

- దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షలు ఆరోగ్య బీమా
- ప్రతి పౌరునికి డిజిటల్ హెల్త్ కార్డులు
- అన్ని మండల కేంద్రాలలో జన ఔషధి కేంద్రాల ఏర్పాటు
- బీపీ, షుగర్ వంటి నాన్ కమ్యూనికబుల్ వ్యాధులకు ఉచితంగా జనరిక్ మందులు పంపిణీ

## విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తాం

- ఇంటి పైకప్పుపై కేంద్ర ప్రభుత్వ సోలార్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి పథకం అనుసంధానం ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తాం - అదనపు విద్యుత్‌ను ప్రజల నుంచి కొనుగోలు

## చెత్త పన్ను రద్దు
## ఇంటి పన్నుల సమీక్ష

## పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తాం

## మద్యం ధరల నియంత్రణ, విషపూరిత మద్యం బ్రాండ్లు రద్దు

## అన్న క్యాంటీన్ల ఏర్పాటు / డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పేదల ఆకలి తీరుస్తాం

## రేషన్ పంపిణీ విధానాన్ని సమీక్షించి పౌరసరఫరాల వ్యవస్థను పటిష్టం చేస్తాం

## ఫీజు రీయింబర్స్‌మెంట్

- ఎయిడెడ్ కాలేజీలు, ప్రయివేట్ పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరిస్తాం
- కాలేజీలకే రుసుము చెల్లించి సర్టిఫికేట్లు విద్యార్థులకు చిక్కులు లేకుండా చేస్తాం

## ఉచిత ఇసుక విధానం అమలు చేస్తాం

- సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా సమగ్రమైన ఇసుక విధానం.

## విద్య

- కేజీ టు పీజీ సిలబస్‌ని రివ్యూ చేస్తాం
- రాష్ట్రంలో అనేక స్కూళ్లు మూతపడటానికి కారణమైన జీవో 117 రద్దు, మూతపడిన పాఠశాలల పునఃప్రారంభం
- డా॥ అంబేద్కర్ విదేశీ విద్య పథకం పునరుద్ధరణ

## గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాల నిర్మూలనకు 100 రోజుల్లో కఠిన చర్యలు చేపడతాం. అవసరమైతే మరింత కఠిన చట్టాలు తీసుకొస్తాం.

## ఆక్వా

అవసరమున్న జిల్లాల్లో 5 వేల టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన కోల్డ్ స్టోరేజీలు. అన్ని జోన్లలో ఉన్న వారికి విద్యుత్ యూనిట్‌కు రూ.1.50కే సరఫరా చేస్తాం. ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు తగ్గిస్తాం - ఎవియేటర్లు సబ్సిడీపై అందిస్తాం.

## సమగ్రాభివృద్ధి

- ఉజ్వల భవిష్యత్ పట్ల ఆకాంక్షలు ముఖ్యంగా పేదల ఆశలు నెరవేర్చడానికి తగు అవకాశాలు కల్పించే శీఘ్రతర సమగ్ర ఆర్థిక అభివృద్ధికి పటిష్టమైన విధానాలను అమలుచేస్తాం. తద్వారా సంపద సృష్టితో సంక్షేమ పథకాల విస్తృత అమలును పటిష్టం చేస్తాం.
- విజన్ 2047 ప్రణాళిక ద్వారా వికసిత భారత్ నిర్మాణానికి చేపడుతున్న పలు చర్యలను పూర్తి స్థాయిలో రాష్ట్రంలో కూడా అమలు చేసే విధంగా చర్యలు చేపడతాం

చైతన్యరథం

## మౌలిక వసతుల కల్పన

- గ్రామాల నుంచి మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు రోడ్ల నిర్మాణం
- సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేస్తాం
- పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే ప్రాజెక్టులు త్వరితగతిన నిర్మిస్తాం
- వర్క్ ఫ్రం హోమ్ కొరకు ప్రతి మండల, జిల్లా కేంద్రాలలో వర్క్ స్టేషన్ల ఏర్పాటు
- ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు సరఫరా

## ప్రజా రాజధానిగా అమరావతి పునర్నిర్మాణం

- నవ్యాంధ్ర ప్రగతికి దోహదం చేసే రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి పటిష్టమైన చర్యలు చేపట్టి ఆర్థిక ప్రగతికి చేయూత కల్పిస్తాం

## పారిశ్రామికీకరణ, పెట్టుబడులు

- గత ఐదేళ్లుగా విధ్వంసానికి గురైన బ్రాండ్ ఏపీని పునఃప్రతిష్టించి, భారీ స్థాయిలో దేశ విదేశీ పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమల ఏర్పాటు ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతోపాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు పెద్ద ఎత్తున ఊతమిస్తాం. కొత్త ఇండస్ట్రియల్ పాలసీ కింద పూర్తి స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక, సాంకేతిక విజ్ఞానం వినియోగం ద్వారా తగు ప్రోత్సాహం

## పర్యాటకం

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వైల్డ్ లైఫ్, అడ్వెంచర్, హెరిటేజ్, ఊకో, టెంపుల్ మొదలగు టూరిజం సర్క్యూట్ల ఏర్పాటు. ఉపాధి కల్పనకు ప్రోత్సాహం

## ఫుడ్ ప్రాసెసింగ్

వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమల స్థాపనకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలిచ్చి రైతుల ఆదాయం పెంచడంతోపాటు స్వయం ఉపాధి, ఉపాధి కల్పనకు ప్రోత్సాహం.

## దేవాలయాలు.. బ్రాహ్మణుల సంక్షేమం

- హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ బోర్డు ఏర్పాటు
- ప్రైవేటు దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు మినిమమ్ వేతనం ఉండేలా చేస్తాం
- వార్షిక ఆదాయం రూ.50 వేలకు పైన ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలకు పెంపు - వార్షిక ఆదాయం రూ.50 వేలకు తక్కువ ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు ధూప, దీప, నైవేద్యం కింద ఇచ్చే మొత్తాన్ని నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు
- వైదిక, ఆగమశాస్త్ర సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి
- తిరుపతి / ఒంటిమిట్ట వంటి పుణ్య క్షేత్రాల పవిత్రతకే మూలాధారమైన వేయి కాళ్ల మండపం వంటి చారిత్రక కట్టడాల పునరుద్ధరణ
- దేవాలయాలకు పూర్తి రక్షణ- గత ప్రభుత్వ హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులకు బాధ్యులైన వారికి శిక్షపడే విధంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేసి శిక్ష పడేలా చేస్తాం
- పురోహితులను, వంట బ్రాహ్మణులను నుంచివృత్తిగా గుర్తిస్తాం
- బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు బలోపేతం చేస్తాం
- తిరుపతితో సహా అన్ని దేవాలయాల్లో పూజారులతోపాటు ఒక బ్రాహ్మణుడిని ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా అపాయింట్ చేస్తాం
- బ్రాహ్మణులు అపరకర్మ చేయుకోవడానికి ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం కట్టించి ఇస్తాం
- వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగులకు 'యువగళం' కింద రూ.3 వేల నిరుద్యోగ భృతి

కూటమి నేతలకు వచ్చిన సూచనలు, వినతులు, యువగళంలో వచ్చిన రిప్రజెంటేషన్స్, జనవాణి రూపంలో జనసేనకు వచ్చిన వినతులు మరియు ఆన్‌లైన్‌లో వచ్చిన సూచనలు అన్నీ క్రోడీకరించి ఈ ప్రజా మేనిఫెస్టో తయారుచేయడం జరిగింది. రాష్ట్ర ప్రజల నేటి అవసరాలను తీరుస్తూ రేపటి ఆకాంక్షలను సాకారం చేసే ఈ మేనిఫెస్టోను కూటమి ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తుంది.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి

- విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తాం
- వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌తో ప్రధాన ప్రాంతాలను అనుసంధానం చేసి పారిశ్రామికీకరణకు బాటలు
- విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తాం. అవసరం అయిన, అనువైన భూమిని వెంటనే కేటాయించి జోన్ ను సాకారం చేస్తాం.
- విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షిస్తాం
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, నాగావళి-వంశధార నదుల అనుసంధానం, తోటపల్లి రిజర్వాయర్ ఆధునీకరణ వంటి ప్రాజెక్టుల సత్వర నిర్మాణం
- జీడిమామిడి, కొబ్బరి ధరల స్థిరీకరణ కోసం చర్యలు
- కోటిపల్లి నర్సాపురం రైల్వే లైన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

## రాయలసీమ అభివృద్ధి

- తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య సదుపాయాల ఏర్పాటుకు ప్రాధాన్యత
- హార్టికల్చర్ హబ్‌గా, విత్తన రాజధానిగా రాయలసీమ
- కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు
- కియా, ఇసుజు లాంటి పరిశ్రమలు మరిన్ని తీసుకొచ్చి రాయలసీమను ఆటోమొబైల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌కు రాయలసీమలోని కీలక పట్టణాలకు అనుసంధానం చేస్తూ ఇండస్ట్రియల్ క్లస్టర్‌గా తీర్చిదిద్దుతాం
- యువగళం యాత్రలో ప్రకటించిన 'మిషన్ రాయలసీమ' అమలుకు చర్యలు

## పంచాయతీరాజ్ డిక్లరేషన్

- ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులను నేరుగా పంచాయతీలకు అందిస్తాం
- పంచాయతీరాజ్ వ్యవస్థకు పూర్వవైభవం కల్పిస్తాం - స్థానిక పాలనకు ఊతమిస్తాం
- పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా అభివృద్ధికి ఒక విజన్ ఏర్పాటు చేస్తాం
- పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్ ప్రతిపాదనల కోసం బడ్జెట్‌లో 5% కేటాయిస్తాం. ఐదేళ్లలో 10% వరకు పెంచుతాం.
- సర్పంచ్‌ల నుండి జెడ్పీ ఛైర్మన్ల వరకు ప్రస్తుత గౌరవ వేతనాన్ని పెంచుతాం.

## జర్నలిస్టులు

- అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఉచిత నివాస స్థలం

## న్యాయవాదులు

న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉచిత న్యాయ సేవల అందుబాటుకు లీగల్ కియోస్క్‌ల స్థాపన, జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వ స్టైఫండ్ నెలకు రూ.10 వేలు, జూనియర్ న్యాయవాదుల శిక్షణకు ప్రత్యేక ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు

## అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులకు అందేలా చర్యలు తీసుకుంటాం

## గుడ్ గవర్నెన్స్

- గత ఐదేళ్లుగా వివిధ వ్యవస్థలు విధ్వంసమైన నేపథ్యంలో వ్యవస్థలను పటిష్టపరిచి సుపరిపాలన అందిస్తాం.
- 5 ఏళ్లలో క్షీణించిన శాంతి భద్రతలను పునరుద్ధరిస్తాం. లా అండ్ ఆర్డర్ కాపాడేందుకు అత్యంత ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాం.

# సూపర్ సిక్స్ పథకాలతో మీ ముందుకు వస్తున్నాం

- 5వేల కోట్లతో రాప్తాడులో అభివృద్ధి చేశాను
- ప్రతి గ్రామం అభివృద్ధికి నాది బాధ్యత
- మోసాలు, అరాచక పాలనకు ముగింపు పలుకుదాం
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సూపర్ సిక్స్ పథకాలతో మీ ముందుకు వస్తోంది.. [illegible]

# రావణ రాజ్యం పోవాలి రామరాజ్యం రావాలి

- ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె. పార్థసారథి



[illegible]

## నీళ్లు తీసుకువచ్చి ప్రజలకు మంచి చేస్తాం !

- ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో లో అమిలినేని



కళ్యాణదుర్గం (చైతన్యరథం): [illegible]

# శీర్పి, బెలుగుప్ప చెరువుకు నీళ్లు అందజేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే : పయ్యావుల కేశవ్



ఉరవకొండ (చైతన్యరథం): [illegible]

# వైసీపీకి కాలం చెల్లింది

- జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- విద్యలో మూకుమ్మడిగా అన్నెన్న సమక్షంలో టీడీపీలోకి చేరికలు



విడపనకల్లు (చైతన్యరథం): వైసీపీకి కాలం చెల్లిందని, జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని [illegible]

**టీడీపీలో చేరిన [illegible] గ్రామ పంచాయతీ వైసీపీ కార్యకర్తలు**

[illegible]



శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డికి మద్దతుగా యువ నాయకులు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి నల్లమాడ మండలం [illegible] పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## జగన్ దోషి అని సొంత కుటుంబ సభ్యులే చెబుతున్నారు

# షర్మిల అడిగే ప్రశ్నలకు జగన్ దగ్గర సమాధానాలు లేవ్

**– 17వ డివిజన్ ప్రచారంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్**



**విజయవాడ తూర్పు (చైతన్యరథం) :** జగన్ పాలనలో ముఠాకక్షలు, హత్యా రాజకీయాలేనని జగన్ సొంత చెల్లెలు వైఎస్. షర్మిల ఆమె భర్త అనిల్ చెబుతున్నారని జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ అన్నారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్ బాపనయ్య నగర్ లో గద్దె రామ్మోహన్, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన అధికారంలోకి రావాలని వైఎస్, షర్మిల పాదయాత్ర చేశారని, షర్మిల భర్త అనిల్కుమార్ ఇప్పుడు వైఎస్. జగన్మోహన్రెడ్డి పాలన గురించి చెబుతున్నారన్నారు. జగన్మోహన్రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో హత్యారాజకీయాలు, ముఠా కక్షలు తప్ప మరోకటి లేవని ఆయన సొంత చెల్లెలు షర్మిల చెబుతున్నారన్నారు. షర్మిల అడిగే ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పలేకపోతున్నాడన్నారు. వైఎస్.వివేకానందా హత్య కేసులో సంబంధం ఉన్న వారిని దేవుడు వదిలిపెట్టడని షర్మిల, అనిల్కుమార్ అంటున్నారంటే వైఎస్.జగన్ ను వారు దోషి అని అంటున్నారన్నారు. కేవలం ముఠా కక్షలతోనే జగన్ పాలన సాగించారన్నారు. రాజధాని లేని రాష్ట్రాన్ని జగన్ పాలన సాగించారన్నారు. ఆదేశాలు ఇచ్చే తల లేకుండా రాష్ట్రాన్ని ఏవిధంగా జగన్ పాలించాడని ప్రశ్నించారు. మరో 12 రోజుల్లో జగన్ ప్రభుత్వం దిగిపోవడం ఖాయమని అన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాల గురించి ప్రతి ఇంటికి వెళ్ళి వివరిస్తున్నామన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష విధించే రోజు త్వరలోనే వస్తోందని అన్నారు. ఓటు అనే ఆయుధంగా జగన్‌కు మే 13వ తేదీ బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా పేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేదలందరూ చంద్రబాబునాయుడు పాలన కోరుకుంటున్నారన్నారు. రిటైనింగ్ వాల్ను గద్దె రామమోహన్ హాయంలో నిర్మాణం పూర్తి చేసి వరద ముంపు లేకుండా చేశారన్నారు. ఈ ప్రాంతంలోని మిగిలిన సమస్యలపైన తాము దృష్టి పెట్టామని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమం అంటేనే తెలుగుదేశం పార్టీ అని, చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి ఎంతోమేలు జరుగుతుందని చెప్పారు. చంద్రబాబు నాయుడిని ఎప్పుడు అధికారంలోకి తెచ్చుకుందామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

బీజేపీ తూర్పు నియోజకవర్గ నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని అన్నారు. ఈ డివిజన్లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందన్నారు. రోజువారి కూలీలు పనులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని ఒక మనిషిపై రూ.2 లక్షల అప్పుల భారం ఉందన్నారు.

జనసేన నాయకుడు గుండు రాము మాట్లాడుతూ.. టీడీపీ అభ్యర్థు గద్దె రామ్మోహన్, కేశినేని చిన్నిలను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ ప్రాంతంలో గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నార్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని అరికడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిరంగమ్మ, ముని పోలిపల్లి, ముమ్మనేని ప్రసాద్, సిద్దెం నాగేంద్రరెడ్డి, మొక్క ఆదిబాబు, మొకర వెంకట రమణ, పైడి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో యువత భవిష్యత్తు నిర్వీర్యం

**- రాజధాని అమరావతి విధ్వంసంతో అవకాశాలు కోల్పోయిన యువత**

**- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వసంతకృష్ణ ప్రసాద్**



**మైలవరం (చైతన్యరథం):** యువత భవిష్యత్తు నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీదేనని, జగన్ అనాలోచిన నిర్ణయం కారణంగా అమరావతి రాజధాని సర్వనాశనమైందని నియోజకవర్గ టీడీపీ నేత వసంతకృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. మంగళ వారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కట్టుబడిపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ఏపీలో వైసీపీ ప్రభుత్వం యువత భవిష్యత్తును పూర్తిగా నిర్వీర్యం చేసిందని, యువత తమ తొలి ఓటును సైకిల్ గుర్తుకు వేసి ఎన్డీయే కూటమిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు కృషితోనే హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని, నేడు హైదరాబాద్‌లో ఎన్నో వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించారని అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పట్టణాల పాత్ర ఎంతో కీలకమని, ప్రపంచ జనాభాలో ఎక్కువ శాతం నివసిస్తున్నది పట్టణాల్లోనేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన అనంతరం మన ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక చేసి అభివృద్ధి చేస్తూంటే దీన్ని ఇక్కడి నుంచి తీసేసి, ఎక్కడికో తరలిస్తూ ఉన్నారంటే, ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతింటు న్నాయని అన్నారు. ముఖ్యంగా ఏపీకి పరిశ్రమలు రాక యువత భవిష్యత్తు నాశనమ వుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నేను ఆశించిన విధంగా మైలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయానని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్ళుగా ముందుకు సాగాలి కానీ వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. గడపగడపకు, ఇంటింటికి వెళ్ళినప్పుడు మా పిల్లలకు ఉద్యోగాలు రాలేదని ఎంతో మంది తల్లులు నన్ను అడిగారు. ఇక్కడే ఈ రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే పిల్లలను వేరే ప్రాంతాలకు ఉద్యోగాల కోసం పంపాల్సిన అవసరం ఉండదని వారు కోరుకుంటున్నారని, వీటన్నింటికీ ఒకే సమాధానం మన ఏపీలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవడమేనన్నారు. తెలుగుదేశం- జనసేన- బీజేపీల కూటమి అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని వసంత కృష్ణ ప్రసాద్ కోరారు.



ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థిని తంగిరాల సౌమ్య ఇంటింటి ప్రచారం స్పీడు పెంచారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు బందారు వాసు, గుంజి శ్రీను మనబోతుల శ్రీరామ్ నేతృత్వంలో సుమారు 40 కుటుంబాలకు పైగా వైసీపీ వీడి సైకిల్ ఎక్కారు. కూటమి అభ్యర్థి సౌమ్య స్థానిక నేతల సమక్షంలో పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## నేటి అవసరాలు తీరుస్తాం... రేపటి ఆకాంక్షలు సాకారం చేస్తాం' అన్న నినాదంతో మేనిఫెస్టో : సౌమ్య



**నందిగామ (చైతన్యరథం):** మూడు పార్టీలకు ప్రజలు, వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులు, అగ్ర నేతల ఆలోచనలు, వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీల కలబోతగా మేనిఫెస్టో ఉంటుందని ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. మంగళవారం నాడు నందిగామ పట్టణం 4,5,6 వార్డుల్లో ఇంటింటికీ విస్తృత పర్యటన చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి వివరించి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ, 'నేటి అవసరాలు తీరుస్తాం... రేపటి ఆకాంక్షలు సాకారం చేస్తాం' అన్న నినాదంతో మేనిఫెస్టో ఉంటుందన్నారు. అప్పులు, పన్నుల బాదుడుతో కాకుండా సంపద సృష్టితో సంక్షేమం ఇస్తామన్నది కూటమి ఆలోచన అని వివరించారు. 'రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు ప్రజల వ్యక్తిగత జీవితాల్లో మార్పు తెచ్చేలా ఒకో పథకం, కార్యక్రమం ఉంటాయన్నారు. లబ్ధిదారుల, రాష్ట్ర రాబడులు, నిధుల లభ్యత తదితర అంశాలపై లోతైన కసరత్తు తర్వాతే పథకాల డిజైన్ జరిగిందన్నారు. రాష్ట్రం మీద, ప్రజల మీద మమకారం ఉండాలి. ఇవి చంద్రబాబుకు ఉన్నాయి కాబట్టి సంపదను పెంచి చూపించారని, జగన్‌కు ఇందులో ఒక్కటి కూడా లేవు అని ఎద్దేవా చేసారు. అందుకే ఉన్న వృద్ధి కూడా దిగజారిందని విమర్శించారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం మళ్లీ చంద్రబాబును రప్పిద్దాం : లుక్కా



**విజయవాడ (చైతన్యరథం):** రాష్ట్ర అభివృద్ధి కోసం మళ్లీ చంద్రబాబును రప్పిద్దాం అంటూ లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అన్నారు. సీతారాంపురం లోని తన కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు సెంట్రల్ నియోజకవర్గ ఎన్డీప కూటమి అభ్యర్థి, పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమా పెన్షనర్లకు ఇంటి వద్ద ఒకటో తారీఖున ఉదయాన్నే అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని గవర్నర్ని, ఎలక్షన్ కమిషనర్‌ని కలిసి విన్నవించడం జరిగిందని, దీనిపై పోరాటం చేశారని, కానీ పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నప్పటికీ, జగన్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఇవ్వట్లేదు అని ప్రశ్నించారు. ప్రభుత్వం పెన్షనర్లకు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని చెబుతున్నారని, కానీ వృద్ధులు, వికలాంగులు ఈ మండుటెండలలో బ్యాంకులకు ఎలా వెళ్లి తీసుకుంటారని, వారి ప్రాణాలతో జగన్ రెడ్డి ప్రభుత్వం చెలగాటలాడుతుందని విమర్శించారు. పెన్షనర్లకు ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా జగన్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈ విషయాలు పెన్షనర్లు గమనించి ఈ ఒక్క నెల ఓపిక పట్టమని, జూన్ నెలలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగానే చంద్రబాబు ప్రకటించిన నాలుగు వేల రూపాయలతో కలిపి ఈ మూడు నెలల 1000 రూపాయలు చొప్పున మొత్తం 7000 రూపాయలు ఇంటి వద్దనే అందజేస్తారని తెలిపారు.

జగన్ రెడ్డి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా టీచర్లను ఇబ్బంది పెడుతూనే వస్తుందని, వారికి జీతాలు ఇవ్వకుండా, వారు దాచుకున్న డబ్బులు కూడా కాజేసి, ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు వారిపై లాఠీ జూలుంతో ఉద్యమాన్ని ఉక్కు పాదంతో జగన్ రెడ్డి అణిచివేసి, ఎన్నికల్లో వారు విధులు నిర్వర్తించకుండా ఉండే విధంగా ప్రయత్నం చేశాడని, కానీ తెలుగుదేశం పార్టీ పోరాటాలు చేసి, న్యాయస్థానాల ద్వారా, గవర్నర్ దృష్టికి, ఎలక్షన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి మరల ఉపాధ్యాయుల గౌరవం భంగం కలగకుండా ఎన్నికలలో విధుల్లో పాల్గొనే విధంగా ఉత్తర్వులు తీసుకొచ్చారని అన్నారు. కావున ఉపాధ్యాయులందరూ నిష్పక్షపాతంగా ఎన్నికల విధుల్లో పాల్గొని, ఎటువంటి అక్రమాలు జరగకుండా ఉండేవిధంగా, ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు.

రాష్ట్రంలోని వాలంటీర్లు చాలామంది రాజీనామాలు చేశారని, వారు ఉన్నత చదువులు చదువుకున్నప్పటికీ జగన్ రెడ్డి ప్రభుత్వంలో కేవలం 5000 రూపాయలకే పనిచేసి అవమానాలు పడ్డారని, కానీ ఎన్నికల తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వగానే వాలంటీర్లకు పదివేల రూపాయలు జీతం ఇచ్చి గౌరవిస్తారని, వాలంటీర్లను ఉద్యోగాలు నుండి తొలగించరని, కావున వాలంటీర్లు వైసీపీ నాయకులు చేసే గ్లోబల్ ప్రచారాలు నమ్మవద్దన్నారు. ఈ సమావేశంలో 25 వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల గోపినాద్ పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

- నేడు గుంటూరులో టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- శ్రేణులకు పిలుపునిచ్చిన మొహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్య రథం): ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం టీడీపీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు గుంటూరులో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారని, ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మొహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో నసీర్ మాట్లాడుతూ... బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని నగర పాలక సంస్థ వద్ద చంద్రబాబునాయుడు భారీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు అధినేత పర్యటనపై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్, టీడీపీ నేతలు రావి వెంకటరమణ, నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమ నరేంద్ర, చిట్టిబాబు పాల్గొన్నారు.

## కైలే కోటలో హోరెత్తిన వర్ల కుమార్ రాజా ప్రచారం

- జగన్ రెడ్డిని తరిమికొడతామంటూ ప్రజల నినాదాలు
- వర్ల కుమార్ రాజా సమక్షంలో దద్దరిల్లిన కూటమి నేతల ఎన్నికల ప్రచారం



పామర్రు (చైతన్యరథం): ప్రజామోదం ముందు కుట్రలు, కుతంత్రాలు, డబ్బుల పంపకం ఏమూలకూ సరిపోదని పామర్రులో కూటమి నేతల ఎన్నికల ప్రచారం నిరూపించింది. పమిడిముక్కల మండలం కృష్ణాపురం, మామిళ్లపల్లి, అగినపర్రు, పమిడిముక్కల, పైడికొండలపాలెం, వీరంకి, అమ్మినాపురం గ్రామాల్లో ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. పేదల కడుపు కొట్టిన జగన్ రెడ్డికి తమ కడుపు మంట ఏంటో, అది ఎలా ఉంటుందో చూపిస్తామనేలా ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన ప్రభుత్వం పేదల జీవితాలతో ఆటలాడుకోవడం అత్యంత దుర్మార్గమని వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజల జీవితాలు కారు చీకట్లలోకి కొట్టుకుపోయాయన్నారు. నవరత్నాల ముసుగులో నయవంచనకు పాల్పడ్డారు. ధరల బాదుడు, పన్ను పోటు తప్ప జగన్ రెడ్డి సాధించిన అభివృద్ధి అంటూ ఏమీ లేదన్నారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిస్తే.. జగన్ రెడ్డి పాలనలో గంజాయి, డ్రగ్స్ అక్రమ అమ్మకాల్లో, రైతు ఆత్మహత్యల్లో, అప్పుల్లో అగ్రస్థానంలో నిలిచేలా తయారు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలిస్తే.. జగన్ రెడ్డి కల్తీ మద్యం తెచ్చి, గంజాయి డ్రగ్స్ తెచ్చి యువత జీవితాలను ఛిద్రం చేశాడన్నారు. దోచుకోవడం దాచుకోవడంతో రాష్ట్రాన్ని అవస్థలపాలు చేశాడని ధ్వజమెత్తారు. అరాచక ప్రభుత్వాన్ని రాష్ట్రం నుండి తరిమికొట్టి ప్రజాస్వామ్య పాలన సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు గుండు శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కొల్లూరి బాబ్జి, పార్లమెంటు నాయకులు,మండల సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు,బీసీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, తెలుగు మహిళలు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో పేదలకు కరెంట్ బిల్ తో షాక్

- నిత్యవసరాలు భారంతో నడ్డి విరిగింది
- మే 13న సైకిల్ గుర్తుకే అందరూ ఓటు వేయాలి
- అన్ని వర్గాలకు మేలు చేసేలా తెదేపా మేనిఫెస్టో
- చాక్లెట్ ఇచ్చి నెక్లెస్ తీసుకెళ్లినట్లుగా జగన్ పాలన : కన్నా లక్ష్మీనారాయణ
- నకరికల్లు మండల పర్యటనలో లావు, కన్నా



సత్తెనపల్లి (చైతన్యరథం): గడిచిన 5 ఏళ్లలో వైసీపీ పాలనలో ఉచిత కరెంటుకి కోతలు పెట్టడమే కాకుండా.. వచ్చే కరెంట్ బిల్లుతో పేదలకు షాక్ తగిలిందని, అలాగే పెరిగిన నిత్యవసరాలతో పేదల నడ్డి విరిగిందని.. ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. మంగళవారం నకరికల్లు మండలంలోని చాగల్లు, కండ్లగుంట, చీమలమర్రి, చల్లగుండ్ల, నకరికల్లు గ్రామాల్లో.. లావు శ్రీకృష్ణదేవ రాయలు, సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పేదల మేలును కోరుతుందని వెల్లడించారు. అధికారంలోకి రాగానే ముందుగా పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా వారి, జీవనోపాధి పెరిగేలా పాలన సాగిస్తామని పేర్కొన్నారు. ఏ గ్రామాలకు వెళ్లిన ప్రజలు భారీ ఎత్తున తరలి వస్తున్నారని, ఇదే మా పార్టీ విజయానికి సూచికమని అన్నారు. ఇదే వరవడిని కొనసాగించాలని, నాయకులు మన పార్టీ ఆశయాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని అన్నారు. ఏ గ్రామాల్లో కెళ్ళిన చదువుకున్న యువత ఎక్కువమంది ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, వీరందరికీ న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు హయాంలో రాజధాని నిర్మాణం చేసుకుంటేనే పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని.. ఇది ఏ కులానికో మతానికో వర్గానికి సంబంధించి కాదని.. ఇదే అంశాన్ని ప్రజల్లోకి వివరించాలని అన్నారు. సాగుకి సమయానికి నీరు అందక రైతాంగం ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఇది మా సమస్య తీరాలంటే..గోదావరి జలాలను సాగర్ కుడికాలువకి తెచ్చుకుంటేనే తీరుతుందని..ఇది జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని.. ఇది ఏ కులానికో, వర్గానికి మతానికి సంబంధించి అసలే కాదని ఇదే అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అర్హులందరికీ రెండు సెంట్లు స్థలాన్ని ఇవ్వబోతున్నామని, స్థలం ఉన్న వాళ్ళకి ఇల్లు కట్టే బాధ్యత తీసుకుంటామని అన్నారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు మేలు జరిగేలా ఉందని, ముఖ్యంగా మహిళలకు లబ్ధి చేకూర్చేలా ఉందని అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం కింద రూ. 15000, మూడు సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ప్రజలు కోరిన విధంగా రోడ్లు, డ్రైనేజీలు పిల్ల నిర్మాణాలు నేస్తమా చేయిస్తామని హామీ ఇచ్చారు.

**చాక్లెట్ ఇచ్చి నెక్లెస్ తీసుకెళ్లినట్లుగా జగన్ పాలన : కన్నా లక్ష్మీనారాయణ**

ఐదేళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పాలన ఎలా ఉందంటే..ప్రజలకు చాక్లెట్ ఇచ్చి నెక్లెస్ తీసుకెళ్లిన చందంగా ఉందని విమర్శించారు. ఐదేళ్ల ప్రజలను పీకుతున్నారని, రాష్ట్రాన్ని రాజధాన్ని నాశనం చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఈ పరిస్థితుల మారుస్తామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన దాని కన్నా రెట్టింపుగా తెదేపా అభివృద్ధి చేస్తుందని అన్నారు.

## వైసీపీ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్.. మనది అదుర్స్

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయినట్లే.. ఎన్నికల తర్వాత జగన్మోహన్ రెడ్డి కూడా కనుమరుగవ్వడం ఖాయమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు.. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ప్రజలలో అద్భుతమైన స్పందన వస్తోందన్నారు.. బాలాజీ నగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కోటంరెడ్డి శ్రీనివాసులు మాజీ మంత్రి పొంగూరు నారాయణజ్జి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా ప్రచారానికి వెళ్లిన కోటంరెడ్డికి ప్రజలు చిరునవ్వుతో స్వాగతం పలికారు..

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు.. బాలాజీ నగర్ తదితర ప్రాంతాలలో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు.. బాలాజీ నగర్ వాసుల దాహార్తి తీర్చేందుకు మంచినీటి పథకం కింద పైపు లైన్ నిర్మాణం చేపట్టామని, దాన్ని పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన పెండింగ్ లో ఉన్న అన్ని పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోలో పసలేదని.. ఘోర ఓటమి తప్పదని జగన్ కి ముందే తెలుసు అంటూ ఆయన వ్యాఖ్యానించారు.. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రం ప్రగతి పదంలో దూసుకెళ్లడం ఖాయమనే ధీమా కోటంరెడ్డి వ్యక్తం చేశారు .. ఈ ప్రచార కార్యక్రమంలో కెపి చౌదరి కమ్మ కళ్యాణి వెంకటరమణ నరేష్ ఫిరోజ్ మాబాషా, ఖాదర్ తదితరులు ఉన్నారు.



రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ గ్రామంలో కురుబల ఆత్మీయ సమ్మేళనం లో ఎన్డీఏ టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రైతుకి అండగా టీడీపీ

- ఎన్నికల ప్రచారంలో యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): అన్నదాతకు ఎల్లప్పుడూ టీడీపీనే అండగా ఉంటుందని గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. యార్లగడ్డ వెంకట్రావు మంగళవారం ఉదయం కొండపావులూరు, గోపవరపుగూడెం తదితర గ్రామాల్లో అదేవిధంగా సాయంత్రం సురంపల్లి ముస్తాబాదు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు యార్లగడ్డకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన యార్లగడ్డ టీడీపీ ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రజలకు తెలియచేసారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పూర్తిస్థాయిలో మేలు జరిగిందని తదుపరి వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు పట్టించుకున్న నాధుడేలేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనే పరిస్థితిలో ప్రభుత్వం లేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు రైతులకు మద్దతు ధర లభించిందని నేడు పంటలు అమ్ముకునే పరిస్థితే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు పూర్తిగా అన్యాయం జరిగిందని మరో నెల రోజుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు అధైర్య పడవద్దని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాంగ సమస్యలపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుందన్నారు. వచ్చే నెల 13న జరుగనున్న ఎన్నికల్లో బందరు పార్లమెంటుకు బాలసౌరికి గాజు గ్లాస్ గుర్తుపైనా, గన్నవరం అసెంబ్లీకి తనకు సైకిల్ గుర్తుపైనా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జస్తి వెంకటేశ్వరావు, పొట్లూరి బసవరావు, జూపల్లి సురేష్, మూడవ లక్ష్మి, చీమలదండు శివరామకృష్ణ, మండవ అన్వేష్, లావు వంశీ కృష్ణ, షేక్ అభ్యులాజ్, బొర్రా సాయిరాం, బడుగు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని కాపాడే వారికే తమ మద్దతు

- విజయవాడలో హిందూ సంఘాల ధార్మిక సదస్సులో ఏకగ్రీవ తీర్మానం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతిస్వామి
- దేవాలయాలు వ్యాపార కేంద్రాలుగా మార్చిన వైసీపీ ప్రభుత్వం
- మండిపడ్డ టీడీపీ బ్రాహ్మణ సాధికారసమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చిరామ్ ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): సనాతన సంప్రదాయాలు, ఆచారాలు, ధర్మాలను కాపాడి, గౌరవించే రాజకీయ పార్టీలకే తమ మద్దతు ఉంటుందని విజయవాడలో నిర్వహించిన హిందూ ధార్మిక సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్తు, హిందూ సంఘాలు, అట్లూరి నారాయణరావు ఛారిటబుల్ ట్రస్టు సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన ధార్మిక సదస్సులో రాష్ట్రంలో హిందువుల ఆత్మగౌరవ పరిరక్షణ, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఆనందాశ్రమ పీఠాధిపతి, ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతిస్వామి ఈ సదస్సుకు అధ్యక్షత వహించగా టీడీపీ బ్రాహ్మణ సాధికారసమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చిరామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసానంద సరస్వతిస్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐదేళ్లుగా హిందువుల దేవాలయాలపై, అర్చకులపై ముప్పేట దాడులు, దౌర్జన్యాలు జరిగాయని, ఆలయాల్లోని విగ్రహాలపై దాడులు జరిగినా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పిచ్చివాళ్లు, మతిస్థిమితం లేని వాళ్ల చర్యగా వాస్తవాలను దాటవేస్తూ వచ్చారని మండిపడ్డారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి హిందువులంటే పిచ్చివాళ్లు, మతిస్థిమితం లేని వాళ్లుగా కనబడుతున్నారా? అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రభుత్వానికి మళ్లీ అవకాశం ఇస్తే ముమ్ముందు హిందూ సనాతన గౌరవం, ధర్మం కోల్పోతామని ఆవేదన చెందారు. రామతీర్థంలో రాముడు శిరస్సును ఖండించినా ఇంతవరకు నిందితులను పట్టుకోలేకపోయారని, హిందూ సమాజంలోని మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామీజీలు తప్పనిసరిగా మార్పు కోరుకుంటున్నారని, అన్ని మతాలను గౌరవించే ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.

**దేవాలయాలు వ్యాపార కేంద్రాలుగా మార్చిన వైసీపీ ప్రభుత్వం : టీడీపీ బ్రాహ్మణ సాధికారసమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చిరామ్ ప్రసాద్**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయని పలు ఆలయాలు ధ్వంసమయ్యాయని, దేవాలయాలు వ్యాపార కేంద్రాలుగా మార్చిన సీఎం జగన్... హిందూ ధర్మ ద్రోహిగా మిగిలిపోతాడని టీడీపీ బ్రాహ్మణ సాధికారసమితి రాష్ట్ర అధ్యక్షుడు బుచ్చిరామ్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. మంగళవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... సీఎం జగన్ ఆయన కుటుంబం ఓ చేత్తో రాష్ట్రాన్ని దోచుకుంటూనే మరో చేత్తో దేవాలయాలను దోచుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక అంతర్వేది రథం దగ్ధం, రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం తలనరికి పడేసిన ఘటన, పిఠాపురంలోని 17 దేవాలయాల్లో ఒకే రోజులు దాడులు జరిగాయన్నారు. 150 దేవాలయాల వరకు కూల్చబడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ లాంటి ధార్మిక క్షేత్రాలను వ్యాపార క్షేత్రాలుగా మార్చి భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు.

ఇటీవల భీమవరంలోని శ్రీ సోమేశ్వరస్వామి క్షేత్రంలో ఆలయ అర్చకుడిపై వైసీపీ నేత యుగంధర్ దాడికి పాల్పడి, యజ్ఞోపవీతాన్ని కాలుతో తొక్కి అవమానించడాన్ని చూస్తే హిందూ ఆలయాలపై వైసీపీ పాలకులకున్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలుస్తోందన్నారు. కాకినాడలో అభిషేకం సరిగా చేయలేదని అర్చకుడిని వైసీపీ నేత కాలితో తన్నిన ఇంత వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. హిందూ సమాజం జగన్‌ను వైసీపీ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదని, తీరు మార్చుకోకుంటే తగిన బుద్ధి చెప్తామని బుచ్చిరామ్ ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాధువులు, బ్రాహ్మణ సంఘాల వారు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేయడమే కూటమి మేనిఫెస్టో : కొమ్మాలపాటి



పెదకూరపాడు (చైతన్యరథం): ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, అన్ని వర్గాలకు న్యాయం చేయడమే ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో ఎజెండా కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ .. ఎన్డీయే కూటమి మేనిఫెస్టో చూసి అధికార పార్టీ లో వణుకు మొదలయిందని, ప్రస్తుతం ఉన్న నాయకులు ఇద్దరు సంపద సృష్టిస్తారన్న నమ్మకం ప్రజల్లో ఉందని, ముఖ్యంగా యువత, పేద, బడుగు బలహీన వర్గాల వారికి మేలు జరిగే విధంగా మేనిఫెస్టో ను రూపొందించారన్నారు. యువత భవిష్యత్తు కోసం అధికారంలోకి రావడం తోటే ముందు మెగా డిఎస్సి పై సంతకం చేసి అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, అదే విధంగా ఉద్యోగాలు లేని వారికి నిరుద్యోగ వృద్ధి ఇస్తామని చెప్పిన నాయకుడు చంద్రబాబుని అన్నారు.

నాడు నేడు, అమ్మవడి పథకాల తో అరకొర ఇచ్చి విద్యార్థులను మోసం చేసారని, ఇప్పుడు ఎన్డీయే కూటమి అధికారం లోకి రాగానే ఎంతమంది పిల్లలు ఉన్న వారందరికీ ఆర్థికసాయం అందిస్తామన్నారు. ప్రతి ఏడాది లక్షన్నర ఆర్థిక సాయంతో రైతులకు కూడా పెద్దపీట వేశారన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టీడీపీకే ఓట్లు వేయాలని ఓటర్లు డిసైడ్ అయ్యారు

- 3వ డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో టీడీపీకే ఓట్లు వేయాలని ఓటర్లు డిసైడ్ అయ్యారని, మే 13 కోసం ఓటర్లు ఎదురు చూస్తున్నారని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గం 3వ డివిజన్ పరిధిలోని పాత పంచాయితీ ఆఫీస్ గాంధీ బొమ్మ ఏరియాలో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి కక్షతోనే పాలన సాగిస్తున్నాడన్నారు. చంద్రబాబు నాయుడు హయంలో 75 శాతం పూర్తి చేసిన పోలవరం ప్రాజెక్టును, 95 శాతం పూర్తి చేసిన టిడ్కో ఇళ్ళను ఐదు సంవత్సరాల కాలంలో జగన్ పూర్తి చేయలేకపోతున్నాడన్నారు. గుణదల డివిజన్లో కొండ ప్రాంతంలో రోజులో ఒక గంట కూడా మంచినీటిని అందించలేని దుస్థితిలో జగన్మోహన్రెడ్డి పాలన ఉందన్నారు. ఈ డివిజన్లో ప్రజల దాహార్తిని తీర్చడానికి రెండు వాటర్ ట్యాంక్లను నిర్మాణం పూర్తి చేశామని, మరో ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్. జగన్మోహన్రెడ్డి పాలనలో ఆ ట్యాంక్ నిర్మాణానికి కేటాయించిన నిధులు ఏమీ చేశారో కూడా తెలియడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కొండ ప్రాంతాల్లోని సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి పరిష్కరిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గెలిచిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో చదువుకుంటున్న ఒకొక్క విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని, కుటుంబంలో ఎంత మందిపిల్లలు ఉంటే అంత మందికి రూ.15 వేలు చొప్పున తల్లికి అందచేస్తామని చెప్పారు. నెలకు రూ.4 వేల ఫించనును లబ్దిదారుల ఇళ్ళకు తీసుకువచ్చి అందచేస్తామని చెప్పారు. ఇవే కాకుండా ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లను ఉచితంగా అందచేస్తామని చెప్పారు. ప్రతి ఇంటికి ఉచితంగా నీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పారు. చంద్రబాబునాయుడికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయ్యారని అనురాధ అన్నారు. ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, గుత్తికొండ కృష్ణమోహన్, యలమంచిలి పండు, ఈశ్వర్ పేరేపి, గద్దె రమేష్, బండి కోమలి, పూలదాసు మారుతీ మోహన్, యలమంచిలి రాజా, తాడి విజయ్కుమార్, శ్రీను నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమం - అభివృద్ధి కాంక్షించే కూటమి మ్యానిఫెస్టో

- జగన్ రెడ్డి కోట్లు దోచేసి ...13 లక్షలకోట్ల అప్పుల్లోకి రాష్ట్రాన్ని నెట్టెసాడు
- ఒక్క ఛాన్స్ అని ముద్దులు పెట్టినోడి పని అయిపోయింది
- టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

పొన్నూరు (చైతన్యరథం): మంగళవారం టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ ముఖ్య నేతలతో కలిసి మేనిఫెస్టోను విడుదల చేశారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజి మంత్రి దేవినేని ఉమామహేస్వరరావు పేర్కొన్నారు. మంగళవారం నాడు గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం పెద్దకాకాని మండలం నంబూరులో జరిగిన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో కూటమి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టీడీపీ - జనసేన కసరత్తు చేసి మేనిఫెస్టో రూపకల్పన చేశారని చెప్పుకొచ్చారు. ప్రజలను గెలిపించేందుకే కూటమి కలయిక అని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి కోట్లు దోచేసి ...13 లక్షలకోట్ల అప్పుల్లోకి రాష్ట్రాన్ని నెట్టెసాదని విమర్శించారు. ఒక్క ఛాన్స్ అని ముద్దులు పెట్టినోడి పని అయిపోయిందన్నారు. వైసీపీ పాలనలో అన్ని రంగాల్లోనూ అవినీతి పేరుకుపోయిందని ఆరోపించారు. మ్యానిఫెస్టోలో 20 లక్షల మంది యువతకు ఉపాధి, నెలకు రూ. 3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం ఒక్కో బిడ్డకు రూ. 15 వేలు, స్కిల్ గణన చేపడతాం, ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు, 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తాం, మెగా డీఎస్సీ మీదే తొలి సంతకం, ఆడపిల్లల విద్యకు కలలకు రెక్కలు పథకం.. వడ్డీ లేని రుణాలిస్తాం, అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు ఇస్తాం, వలంటీర్లకు రూ. 10 వేలు జీతం, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల నుంచి కాపులకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు అమలు చేస్తాం, అగ్ర వర్ణ పేదలకు న్యాయం చేస్తాం, ఇప్పటికే మంజూరైన ఇళ్ల పట్టాల్లో ఇళ్లు కట్టిస్తాం, విజయవాడలో హజ్ హౌస్ మ్యానిఫెస్టోలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. కూటమి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# నేను బతికున్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడతాను : ప్రధాని మోదీ

- బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందన్న కాంగ్రెస్‌కు మోదీ కౌంటర్
- తాను బతికున్నంత వరకు దళితులు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లు కాపాడుతానని హామీ
- తాను ఉన్నంత వరకు ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చేది లేదన్న ప్రధాని

**తెలంగాణ :** 'నాకు రాజ్యాంగమే ధర్మగ్రంథం. నేను బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడుతాను. నేను బతికున్నంత వరకు దళితులు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లను కాపాడుతాను. నేను ఉన్నంత వరకు ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చే ప్రసక్తి లేదు. కానీ కాంగ్రెస్ వస్తే రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంద'ని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందన్న విమర్శలకు దీటుగా కౌంటర్ ఇచ్చారు. మెదక్ జిల్లా అల్లాదుర్గంలో బీజేపీ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. ముదిరాజ్, లింగాయత్‌లకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ముస్లింలకు రిజర్వేషన్ల ద్వారా రాజ్యాంగ వ్యతిరేక మతపర రిజర్వేషన్లకు పూనుకుందన్నారు.

**కాంగ్రెస్ మొదటి నుంచి రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమానించింది**

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బంజారా సమాజాన్ని కూడా మోసం చేశాయన్నారు. లింగాయత్‌ల రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకమని ఆరోపించారు. 2004లో కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి ఏపీలో రికార్డ్ స్థాయి ఎంపీ సీట్లు వచ్చాయని, అయినా దళితులు, ఓబీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాజ్యాంగం అంటే కాంగ్రెస్ పార్టీకి గౌరవం లేదన్నారు. అంబేద్కర్ విషయంలోనూ అవమానకరంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి రాజ్యాంగానికి వ్యతిరేకమే అన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ రాజ్యాంగాన్ని పలుమార్లు అవమానించారన్నారు.

ఎమర్జెన్సీ విధించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని దుయ్యబట్టారు. నాడు ప్రధాని మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను యువరాజు మీడియా ముందే చించివేయడం ద్వారా ప్రధానిని... రాజ్యాంగాన్ని అవమానించారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కులను కాలరాస్తూ మతపరమైన రిజర్వేషన్లను పెట్టి రాజకీయాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ రాజకీయ అవసరాల కోసం రాజ్యాంగాన్ని ఉపయోగించుకుందని ఆరోపించారు. రాజీవ్ గాంధీ హయాంలో స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు.



**రాజ్యాంగాన్ని పవిత్ర గ్రంథంలా భావిస్తాను : మోదీ**

రాజ్యాంగాన్ని తాను పవిత్ర గ్రంథంలా భావిస్తానని ప్రధాని అన్నారు. తాను మొదటిసారి ప్రధాని అయినప్పుడు పార్లమెంట్ భవనం ముందు మోకరిల్లానని గుర్తు చేసుకున్నారు. 2019లో రెండోసారి ప్రధాని అయ్యాక రాజ్యాంగ పవిత్ర గ్రంథాన్ని సెంట్రల్ హాలులో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని ఏనుగు అంబారీపై ఊరేగించానని... ఆ ఊరేగింపుతో తాను నడిచానన్నారు. తాను తొలి రోజు నుంచీ రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నానన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రిని తానేనన్నారు. రాజ్యాంగం అంటే తనకు మహాభారతం, రామాయణం, బైబిల్, ఖురాన్ వంటి పవిత్ర గ్రంథాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేసే మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని పునరుద్ఘాటించారు. రాజ్యాంగంపై తన చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరన్నారు. 'తెలంగాణ నుంచి ప్రకటిస్తున్నాను... నేను మూడోసారి ప్రధాని అయ్యాక 75 ఏళ్ల రాజ్యాంగం సందర్భంగా అంగరంగ వైభవంగా ప్రతి పల్లెలో, ప్రతి పట్టణంలో రిపబ్లిక్ డేను నిర్వహిస్తాం' అన్నారు. ఈ దేశాన్ని పాలించే హక్కు తమకు ఉందని కొందరు రాజవంశీకులు భావిస్తున్నారని చురక అంటించారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రధాని హామీ ఇచ్చారు.

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 9 మంది మావోలు హతం

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు హతమైనట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో మహిళా దళ సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. సంఘటనా స్థలం నుంచి ఒక ఏకే 47తో సహా భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు, జిల్లా రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్త భద్రతా బృందానికి మధ్య మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగినట్లుగా అధికారులు తెలిపారు.

నారాయణపూర్, కాంకేర్ సరిహద్దు ప్రాంతంలోని అబుజ్‌మర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం మేరకు భద్రతా బలగాలు సోమవారం ఆపరేషన్ కోసం బయలుదేరాయి. టెక్‌మెటా, కాకూర్ గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో బలగాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. మహిళా మావోయిస్టులతో సహా మొత్తం తొమ్మిది మంది మావోల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని.. వాటి గుర్తింపు పనులు కొనసాగుతున్నాయని ఓ అధికారి తెలిపారు. మావోయిస్టుల శిబిరం నుంచి భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఓ ఏకే 47తో సహా నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారి తెలిపారు.



ఇదిలా ఉండగా.. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు భారీగా ఎదురుదెబ్బ తగులుతున్నాయి. ఈ నెల ప్రారంభంలో కాంకేర్ జిల్లాలో 29 మంది మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. మృతుల్లో సీనియర్ నేత శంకర్‌రావు సైతం ఉన్నారు. 16న బినాగుండ, కొరోనార్ గ్రామాల మధ్య హపటోలా అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ చరిత్రలో మావోయిస్టులు ఒకేసారి ఇంతమంది ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోవడం ఇదే తొలిసారి.

# తీహార్ జైల్లో కేజ్రీవాల్‌ను కలిసిన పంజాబ్ సీఎం

**ఢిల్లీ :** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మంగళవారం కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేజ్రీవాల్ ఆరోగ్యంగానే ఉన్నారని, ఇన్సులిన్ తీసుకుంటున్నారని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం చురుగ్గా ప్రచారం చేయాలని కేజ్రీవాల్ తమకు సూచించారన్నారు. ప్రజలు తన గురించి ఎలాంటి ఆందోళన చెందక్కర్లేదని, ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఢిల్లీ సీఎం విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

పంజాబ్‌లో గోధుమల ఉత్పత్తి, విద్యుత్ సరఫరా తదితర అంశాల గురించి కేజ్రీవాల్ తనను అడిగినట్లు చెప్పారు. పంజాబ్ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన 158 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ క్లియర్



చేశారని చెప్పడంతో ఆ మాట విని ఎంతగానో సంతోషించినట్లు చెప్పారు. ఇటీవల తాను గుజరాత్‌లో పర్యటించిన విషయాన్ని కేజ్రీవాల్‌కు చెప్పానన్నారు. ప్రజలు ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలు ఆయన సందేశం ఇచ్చారన్నారు.

# నేడు అయోధ్యకు రాష్ట్రపతి ముర్ము



**యూపీ :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు అయోధ్య పర్యటనకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆమె అయోధ్య రామయ్యను దర్శించు కోనున్నారు. అదేవిధంగా హను మాన్ గర్హి ఆలయంలో హనుమంతు డిని దర్శించుకుని హారతి కార్యక్ర మంలో పాల్గొననున్నారు. ఆ తర్వాత సరయూ పూజ, హారతి కార్యక్రమం నిర్వహించనున్నారు.

అయోధ్యలో రాష్ట్రపతి ముర్ము పూజా కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో మినహా మిగతా టైమ్‌లో సాధారణ భక్తులకు ఎలాంటి ఆటంకం ఉండదని ఆలయ అధికారులు తెలిపారు. ఇప్పటికే దర్శనానికి టికెట్‌లు బుక్ చేసుకున్న భక్తులు తమ కేటాయించిన టైమ్‌లో దర్శనం చేసుకోవచ్చని చెప్పారు. రాష్ట్రపతి ముర్ము రేపు సాయంత్రం 4 గంటలకు అయోధ్యకు చేరుకోనున్నారు. ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ రాష్ట్రపతికి స్వాగతం పలుకనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అయోధ్య పరిసరాల్లో భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. భద్రతను కట్టుదిట్టం చేశారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దాదాపు మూడు గంటలపాటు అయోధ్యలో ఉండనున్నారు. ఆమె పర్యటన కొనసాగినంత సేపు నగరంలో ట్రాఫిక్‌ను దారి మళ్లించనున్నారు. రేపు సాయంత్రం సరయూ నది తీరాన రాష్ట్రపతి హారతి కార్యక్రమంలో పాల్గొనున్న నేపథ్యంలో అధికారులు సంబంధిత ఏర్పాట్లు చేస్తున్నారు.

# పతంజలికి మరో షాక్..

## - 14 ఉత్పత్తుల లైసెన్స్ రద్దు




**ఉత్తరాఖండ్ :** ప్రముఖ అయుర్వేద సంస్థ పతంజలి కి మరో షాక్ తగిలింది. పతంజలికి చెందిన సుమారు 14 ఉత్పత్తుల తయారీ లైసెన్స్‌ను ఉత్తరాఖండ్ ప్రభుత్వం రద్దుచేసింది. ఈ మేరకు ఆ రాష్ట్ర డ్రగ్స్ లైసెన్సింగ్ అథారిటీ ఉత్తర్వులు జారీ చేసింది. తప్పుదోవ పట్టించే విధంగా వాణిజ్య ప్రకటనలు ఇచ్చారని నిర్ధారణ కావడంతో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

పతంజలి ఆయుర్వేద దివ్య ఫార్మసీ రూపొందించిన దృష్టి ఐ డ్రాప్, స్వసరి గోల్డ్, స్వసరి వాటి, బ్రోన్‌కమ్, స్వసరి ప్రవాహి, స్వసరి అవాలెహ్, ముక్తా వాటి ఎక్స్‌ట్రా పవర్, లిపిడామ్, బీపీ గ్రిట్, మధుగ్రిట్, మధునషిని వాటి ఎక్స్ ట్రా పవర్, లివమ్రిత్ అడ్వాన్స్, లివొగ్రిట్, ఐగ్రిట్ గోల్డ్ ఉత్పత్తులను లైసెన్స్ విభాగం సస్పెండ్ చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ధర్మాసనానికి ఉత్తరాఖండ్ స్టేట్ లైసెన్సింగ్ అథారిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మిథిలేశ్ కుమార్ తెలియజేశారు. ఈ మేరకు అఫిడవిట్‌ను సమర్పించారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం

## : యోగి ఆదిత్యానాథ్



**యూపీ :** ఏ రూపంలోనైనా మత ప్రాతిపదికన రిజర్వేష న్లను కాషాయ పార్టీ వ్యతిరేకిస్తుందని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ స్పష్టం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉద్దేశించిన రిజర్వేషన్‌లో కోత విధించి మతపరమైన రిజర్వేషన్ కేటాయించాలనే కాంగ్రెస్, ఎస్పీ, ఇండియా కూటమి అజెండాను దేశ ప్రజలు ఆమోదించబోరని అన్నారు. గోరక్‌నాథ్ ఆలయ ప్రాంగణంలో యోగి ఆదిత్యానాథ్ విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు బీజేపీ పూర్తిగా మద్దతుగా నిలుస్తుందని చెప్పారు.

అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను అణిచివేస్తూ ఎమర్జన్సీ చీకటిరోజులను దేశంపై రుద్దిన విషయం మరువరాదని యోగి ఆదిత్యా నాథ్ గుర్తుచేశారు. యూపీఏ హయాంలో కాంగ్రెస్ చేసిన పాపాలను ప్రజలు ఇంకా మరువలేదని చెప్పారు. ఆ సమయంలో యూపీఏ ప్రభుత్వంలో ఎస్పీ, బీఎస్పీలు భాగస్వామ్య పక్షాలుగా కాంగ్రెస్ పాపాల్లో పాలుపంచుకున్నాయని గుర్తుచేశారు. ఓబీసీల కోటా 27 శాతంలో కోత విధించిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అందులో 6 శాతం బుజ్జగింపు రాజకీయాల్లో భాగంగా ఓ వర్గానికి కట్టబెట్టిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉద్దేశించిన రిజర్వేషన్‌లో సచార్ కమిటీ సాకుతో కొన్ని ముస్లిం కులాలకు సదరు కోటాలో వాటా కల్పిస్తూ వారిని ఆ కేటగిరీలో చేర్చిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా మతప్రాతిపదికన రిజర్వేషన్లతో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో కాంగ్రెస్ కోత విధించిందని అన్నారు.


బాబును
మళ్లీ రప్పిద్దాం !!
జరుగు జగన్ జరుగు జగన్
ఖాళీ చెయ్ కుర్చీ
మహిళలకి ఉచిత
బస్సు ప్రయాణం ..
గత 5 ఏళ్లలో
ఆర్టీసీ చార్జీల బాదుడు..
వచ్చే 5 ఏళ్లలో కూడా
రెట్టింపు బాదుడు ..
APSRTC
A P S R T C